**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ**
**తేదీ : జూన్ 10, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : రాష్ట్రంలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని, ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని కోరుతూ...**

రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న వేలాదిమంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఆ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అందులో ముఖ్యంగా...

**(1)** మెడికల్ & హెల్త్ డిపార్ట్‌మెంట్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్, ఎ.ఎన్.ఎమ్స్ (సెకెండ్ ఎ.ఎన్.ఎమ్స్, యూరోపియన్ ఎ.ఎన్.ఎమ్స్)కు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. వైద్యవిధాన పరిషత్‌లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గత 4 నెలలుగా జీతాలు ఇవ్వలేదు.

**(2)** స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్‌వాడీలకు పెంచిన జీతాలు ఏప్రిల్ నుండి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 3 నెలలు దాటుతున్నా ఇప్పటివరకు అమలులోకి రాలేదు. పెంచిన జీతాల అమలు ఇలా ఉంటే వీరికి ఇప్పటికే 5 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు.

**(3)** రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ సేవకులకు గత 5 నెలలుగా వేతనాలు ఇవ్వడంలేదు.

**(4)** అనేక మున్సిపాలిటీల్లో అవుట్‌సోర్సింగ్ వారికి 5 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు.

**(5)** సోషల్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న వార్డెన్లు మరియు కుక్‌లకు గత 3నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు.

**(6)** కాంట్రాక్టు లెక్చరర్లకు 3 నెలుగా జీతాలు బకాయిలు ఉన్నాయి. ఇతర కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులకు 6 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు.

**(7)** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 3 లక్షలమంది కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరికి వేతనాలు పెంచలేదు. తక్షణం కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్‌సిని అమలుచేయాలి.

ఈ విధంగా నాలుగైదు నెలలుగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడం వలన వారి కుటుంబ ఆర్థిక అవసరాలు తీరక అనేక అవస్థలు పడుతున్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపట్ల ఇటువంటి పక్షపాత వైఖరి సరైనది కాదు.

ఈ నేపథ్యంలో మీరు జోక్యం చేసుకుని ఉద్యోగులకు రావలసిన వేతన బకాయిలను తక్షణం చెల్లించడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. బకాయిలు చెల్లించటంతోపాటు కాంట్రాక్టు, ఉద్యోగులకు ప్రతినెలా మొదటివారంలో జీతాలు ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టాలి. అంగన్‌వాడీలకు పెరిగిన జీతాలను బకాయిలతో సహా వెంటనే చెల్లించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి